మొదటి పేజీ తరువాయిలు

# అంతరిక్షానికి వెళ్లే భారతీయులు వీరే.. వ్యోమగాముల పేర్లు ప్రకటించిన మోదీ

నుంచి వెళ్లిన నౌకలో ఈ ఘనత అందుకున్నారు.

ఇక, మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతున్న తరుణంలో.. గగన్‌యాన్ మన అంతరిక్ష రంగాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చనుందని ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. ఈ రంగంలో భారత నారీ శక్తి కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. మహిళా శాస్త్రవేత్తలు లేకుండా చంద్రయాన్, గగన్‌యాన్ వంటి మిషన్‌లను ఊహించుకోలేమని తెలిపారు. ఈ వ్యోమ గాముల బృందం కొద్దికాలం రష్యాలో శిక్షణ పొందారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(%×ూ=ూ%)తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు రష్యా అంతరిక్ష సంస్థ రోస్‌కాస్మోస్ వారిని సుశిక్షితులను చేసింది. ప్రస్తుతం స్వదేశంలో ఇస్రో వారిని తీర్చిదిద్దుతోంది. 2025లో జరిగే ఈ యాత్ర కోసం వారు నిరీక్షిస్తున్నారని గతంలో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు.

వారిని రోదసిలోకి పంపి, మూడు రోజుల తర్వాత భూమికి తీసుకురావడం ఈ యాత్రలో కీలకాంశమని తెలిపారు. ఈ మిషన్ సాంతం వారు ఎలాంటి అస్వస్థతకు గురికాకుండా చూసేందుకు శారీరక దృఢత్వం కోసం శిక్షణ ఇచ్చారు.

అలాగే సాంకేతిక విభాగాల్లోనూ పట్టు సాధించారు.

# రూ.500కే గ్యాస్ సిలిండర్..

గైడ్ లైన్స్‌ను రిలీజ్ చేసింది.

తెల్ల రేషన్ కార్డును ప్రభుత్వం ప్రామాణికంగా పెట్టింది. మూడు సంవత్సరాల వినియోగాన్ని పరిగణలోకి తీసుకొని యావరేజ్ ఆధారంగా సంవత్సరానికి సిలిండర్ల కేటాయించారు. మొత్తం డబ్బు చెల్లించి సిలిండర్ తీసుకున్నాక వినియోగదారుల ఖాతాలోకి తిరిగి సబ్సిడీ అమౌంట్ ను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు ప్రభుత్వం ట్రాన్స్ఫర్ చేయనున్నారు. నెల నెల సబ్సిడీ అమౌంట్ ని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీస్ లకు ప్రభుత్వం నేరుగా ట్రాన్స్ఫర్ చేయనుంది.

భవిష్యత్తులో వినియోగదారుల నుంచి కేవలం 500 రూపా యలు చెల్లించేలా ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా.. 48 గంటల్లోనే వినియోగదారుల అకౌంట్ లోకి సబ్సిడీ అమౌంట్ ట్రాన్స్ఫర్ కానుంది.

# ఏపీ రాజధాని అమరావతే.. అందులో చర్చే లేదు: రాజ్‌నాథ్ సింగ్

విజయవాడలో మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, బాపట్ల లోక్‌సభ నియోజకవర్గాల భాజపా కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్‌నాథ్‌పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి, భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ వ్యవహారాల్లో భారత్ సాధిస్తోన్న పురోగతి ప్రపంచ దేశాల ముందు తలెత్తుకునేలా చేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లోనూ భాజపా ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తనకున్న 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో ఈ విషయం చెబుతున్నానన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఇబ్బందులున్నా పోరాటాల ద్వారానే ప్రజల్లో నిలుస్తామని పేర్కొన్నారు. ఏపీకి రాజధాని ఏదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని కొందరు నేతలు సమావేశంలో ప్రస్తావించగా.. రాష్ట్ర పార్టీకి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాచారం ఇచ్చిందని తెలిపారు. భాజపా సైతం అమరావతినే ఏకైక రాజధానిగా పరిగణలోకి తీసుకుందని, ఈ విషయంలో ఎలాంటి చర్చ లేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.

# రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్-ఓటింగ్..

రాజ్యసభ ఎన్నికల్లో భాజపా-జేడీఎస్ కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. భాజపాకు చెందిన ఎమ్మెల్యే ఎస్‌టీ సోమశేఖర్ కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ మాకెన్‌కు ఓటేసినట్లు సమాచారం. మరో ఎమ్మెల్యే శివరాం హెబ్బర్ ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయారు. దీంతో కాంగ్రెస్ మూడు స్థానాల్లో విజయం ఖాయం కాగా.. భాజపాకు ఒకచోట అవకాశం లభించింది. భాజపాపై అసంతృప్తితో ఉన్న ఈ ఇద్దరు రెబల్ ఎమ్మెల్యేలు.. కొంతకాలంగా కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉన్నట్లు సమాచారం. క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో ఆయనపై చట్టప్రకారం చర్యలు తీసుకునే అంశంపై స్పీకర్‌తో మాట్లాడతామని విపక్ష నేత ఆర్‌అశోకా పేర్కొన్నారు. ఓటింగ్ అనంతరం విలేకర్లతో మాట్లాడిన సోమశేఖర్.. తన మనస్సాక్షికి అనుగుణంగానే ఓటు వేశానని చెప్పడం గమనార్హం.

# ఎన్‌టిఆర్ ట్రస్టు ద్వారా పేదలకు ఉచిత వైద్యం

తెలిపారు. కరోనా సమయంలో రూ.44 లక్షల విలువైన మాస్కులు సరఫరా చేసినట్లు చెప్పారు. 20 వేల కుటుంబాలకు ఆహార పదార్థాలు పంపిణీ చేశామని తెలిపారు. ట్రస్టు నడుపుతున్న పాఠశాలల్లో 1238 మందికి ఉచిత విద్య అందిస్తున్నామని, పేద విద్యార్థులకు రూ.3.44 కోట్లు ఉపకార వేతనాలు అందజేస్తున్నామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని భువనేశ్వరి కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి అభ్యర్థి జి.సంధ్యారాణి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌పి భంజ్‌దేవ్, తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటి పైపులైను పునఃరుద్ధరణకు మేయర్ శంకుస్థాపన

పలు ప్రాంతాలలో సుమారు రూ.77.20 లక్షల వ్యయంతో మురుగునీటి పైపులైన్ల పునఃరుద్ధరణ పనులు కు శంకుస్థాపన చేశామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఈ ఐదు సంవత్సరాల కాలం లో విశాఖ నగరంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.

విశాఖ నగరం సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని, కోట్లాది రూపాయలు వెచ్చించి పార్కులు, ప్రధాన రహదారులు, పచ్చదనం, తీర ప్రాంత సుందరీకరణ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి విశాఖ నగరాన్ని ప్రపంచ స్థాయిలోనే పలువురిని ఆకర్షించే నగరాల్లో ఒకటిగా చేర్చారని తెలిపారు.

అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్ ప్రభుత్వమని కొనియాడారు.

# వైకాపా నేతలు.. ఇంకెంత దిగజారిపోతారో ఊహించలేం వైఎస్ షర్మిల

హోరాహోరీగా పోటీ కొనసాగుతుంది. ఉత్తరప్రదేశ్‌లోని 10 రాజ్యసభ స్థానాలకు 11 మంది అభ్యర్థులు బరిలోకి దిగుతున్నారు. వీరిలో బిజెపి నుండి 8 మంది, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి)కి చెందిన ముగ్గురు ఉండగా.. 403 మంది సభ్యులున్న యుపి అసెంబ్లీలో కేవలం 397 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఓటు వేసేందుకు అర్హత సాధించారు.

ఏకగ్రీవం అయిన 41 మంది రాజ్యసభ ఎంపిల్లో సోనియా గాంధీ, జెపి. నడ్డాతో పాటు ఇటీవల కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరిన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ఎల్ మురుగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కాపులకు టిక్కెట్లు ఇచ్చే పార్టీలనే గెలిపిస్తాం

## కాపునాడు జే ఏ సి నేతలు



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 :** విశాఖ జిల్లా కాపు నాడు ఆధ్వర్యంలో కాపు ఉద్యమ జే ఏ సి రౌండ్ టేబుల్ సమావేశం మంగళ వారం మేఘాలయ హొటల్ లో జరిగింది. ఈ సందర్భంగా జే ఏ సీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. కాపు నాడు విశాఖ జిల్లా అధ్యక్షుడు తోట రాజీవ్ మాట్లాడుతూ, కాపు ఉద్యమ జే ఏ సి 2015 నుంచి కాపుల సంక్షేమ కోసం పాటు పడుతుంది అని గుర్తు చేశారు. జాతీయ స్తాయిలో ముద్ర గడ నాయకత్వంలో జైలుకి వెళ్లి, స్టేషన్లలో పడిగాపులు కాసిన నేతలు వున్నారు. చిత్త శుద్ధితో పోరాటం చేసి వెనక్కు చూస్తే బాధ మిగులుతుంది. కాపులకు ప్రభుత్వ భరోసా లేదు. బీసీ జాబితాలో చేరిస్తే మేలు జరుగుతుంది. తమ పోరాటంలో 80 శాతం సక్సెస్ అయ్యాం. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన రిజర్వేషన్ నివేదిక ఇవ్వాలి. 20 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

వచ్చే ఎన్నికల్లో కాపు ఓట్లు కావాలి అంటే తమ సమస్యలు కోల్డ్ స్తోరేజి నుంచి తీయాలి అని డిమాండ్ చేశారు. 28 శాతం జనాభా ప్రకారం టికెట్స్ ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సీట్లు నామినేటెడ్ పోస్టులు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. తూర్పు కాపులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. రాయల సీమ లో కూడా కాపులకు ప్రాధాన్యత లేదు.కాపు జే ఏ సి ద్వారా ముద్ర గడ పద్మనాభం కి రాజకీయ పార్టీలు సముచిత గౌరవం ఇవ్వాలి అని కోరారు.కాపు నాడు నేత సాయి సుధాకర్ మాట్లాడుతూ, కాపులకు 25 శాతం టిక్కెట్లు ఇవ్వాలి అని కోరారు. ఎక్కువ టిక్కెట్లు ఇచ్చే వారినే గెలిపిస్తాము అని స్పష్టం చేశారు.

గతంలో రెండు టిక్కెట్లు ఇచ్చేవారు. కాపుఉద్యమ నేతలకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. కాపు నాడు నేత

ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ, జే ఏ సి లో కాపు సమస్యలు మీద చర్చ జరిగింది. కాపులను బీసీల్లో చేర్చాలి అని కుప్పు స్వామీ కమిటీ సిఫారసు చేసినాఅమలు చేయలేదు. ఏటా వెయ్యి కోట్ల తో సంక్షేమం కోసం నిధులు ఇస్తామని మాట తప్పారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు, విదేశీ విద్య, కాపు భవన్లు నిర్మాణం చేస్తాము అన్నారు. సి ఎం జగన్ ఏటా రెండు వేల కోట్లు ఇస్తాము అన్నారు. తీరా ఇప్పుడు అన్ని పథకాలు కింద కాపులకు 30 వేల కోట్లు ఇచ్చాము అంటున్నారు.

వైసీపీ ప్రభుత్వం

కాపు నేతలు పేర్లు కొన్ని కొత్త జిల్లాలకు పెట్ట లేదు అని విచారం వ్యక్తం చేశారు. కాపులకు సామాజిక న్యాయం చేయాలిఅని కోరారు. బాక్సింగ్, జూడో ,రెజ్లింగ్ కోచ్ పాండు రంగ రుక్మాకర్ ను ఘనంగా సత్కరించారు. తైక్వాండో పోటీల్లో కాంస్య పతకం సాధించిన అతని శిష్యుడు నీ సన్మానించారు.

మీడియా సమావేశంలో జిల్లా కాపు నాడు నేతలుబీ ఎన్ మూర్తి, నక్కా వెంకట రమణ, తోట నగేష్, కార్పొరేటర్ గంధం శ్రీనివాస రావు, కే.సత్యనారాయణ, శ్రీదేవి, నల్లా విష్ణు, వాసు రెడ్డి యేసు దాసు, చందు జనార్ధన్, ఆరెడ్డి ప్రకాష్, ముత్యాల రామ దాస్, కిక్కిరెళ్ళ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు, మోసాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ

## రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



**విశాఖపట్నం, ఫిబ్రవరి 27, (నేటి మనదేశమ్) :**అబద్ధాలు, మోసాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ అని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు మంగళవారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దండుపాళ్యం బ్యాచ్ తో జగన్ సభలు నిర్వహి స్తున్నాడు విశ్వసనీయత అనేది లేని వ్యక్తి జగన్ అబద్ధాలు మోసాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీఇచ్చిన హామీలు నెరవేర్చని వ్యక్తి జగన్ రెడ్డి అని అన్నారు మద్యం లేకుండా చేసి జగన్ ఓట్లు అడుతానని అన్నాడుకొత్త మద్యం పాలసీ తెచ్చి అక్రమంగా సంపాదిస్తున్నాడు రాష్ట్రంలో నకిలీ మద్యం ముంచెత్తాడు 30లక్షల కుటుంబాల్లో ఆరోగ్య సమస్యలు తెచ్చిపెట్టాడు రాజధాని, పోలవరం, హోదా, జోన్ లేకుండా సిద్ధం అని ఎలా అంటాడు విశాఖలో ప్రభుత్వ ఆస్థులన్నీ తాకట్టు పెట్టేసారు మేం అధికారంలోకి వచ్చాక వాటి సంగతి చూసేందుకు ఏడాది పడుద్ది మళ్ళీ జగన్ సీఎం అయితే జనాల అవవయ వాలను తాకట్టు పెడతాడు చేతలేని, చేవలేని మంత్రి ఎవరంటే టక్కున కోడిగుడ్డు మంత్రి అని చెపుతారు టికెట్ పీకేసిన గుడివాడ నా నియోజక వర్గంకు ఇష్ట మొచ్చినట్లు మాట్లాడతాడు గుడివాడ ఎక్కడ నేను ఎక్కడ నీకు నాకు పోలిక నేను టీడీపీ రాష్ట్ర అధ్యక్షురాలిని నేను పాయకారావు పేటలో పోటీ చేస్తున్నా నువ్వెక్కడ పోటీ చేస్తావో ముందు చెప్పు

నీకు నియోజకవర్గం లేదు నీకు ఓ కేడర్ లేదు నిన్ను పరిగెత్తించి కొట్టేందుకు జనసైనికులు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు జగన్ ని సైకో ఎ%శీ%దుకు అనకూడదో చెప్పుజగన్ ఓ నెత్తి పకోడీ అంటా...మంత్రి చేసిన నీకు నీ పార్టీలో స్థానం లేదు ఫోటోలకు ఫోజులు తప్పా నువ్వు తెచ్చిన కంపెనీ పేరు చెప్పు నియోజకవర్గం వచ్చావా వెళ్ళావా అన్నుట్ట ఉండాలి అంతేగాని ఇష్టానుసారంగా మాట్లాడితే గుడ్డు పగులుద్ధి అంటూ లైవ్ లో గుడ్డు పగులకొట్టారు

దళిత మహిళను పరిగెత్తించి కొడతానంటే నీ పరిస్థితి అర్థం అవుతుంది

ముద్ధపప్పుకు ఎక్కువ గన్నేరు పప్పుకు తక్కువ నువ్వుపిడత పట్టుకున్న మిడత లా ఉన్నావు గుడ్డు అని ఎద్దేవా చేశారు.

# భారత క్రికెటర్ కంటే.. ఏసీఏకు వైకాపా నాయకుడే ముఖ్యమా?: పవన్

చింతిస్తున్నా. మన ఆంధ్రా క్రికెట్ టీమ్ కెప్టెన్‌ను రాష్ట్ర క్రికెట్ సంఘం దారుణంగా అవమానించినప్పుడు.. 'ఆడుదాం ఆంధ్రా' లాంటి కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి లాభమేంటి?" అని జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హనుమ విహారికి భవిష్యత్తులో మంచి జరగాలని పవన్ ఆకాంక్షించారు. ఆటగాళ్లను గౌరవించడం తెలిసిన స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌తో అతడు వచ్చే ఏడాది మళ్లీ ఆంధ్రా తరపున ఆడతాడని విశ్వాసం వ్యక్తం చేశారు.

# జీవీఎంసీ 8వ జోన్ లో వేలంపాట నిర్వహణ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 27, (నేటి మనదేశమ్) :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్-8 (వేపగుంట) పరిధిలో దుకాణాలు అప్పగించిన తేదీ నుండి మూడు సంవత్సరాలు కాలపరిమితికి, మార్కెట్లు ఒక సంవత్సరం కాలపరిమితికి గుత్తకు ఇచ్చేందుకు తేదీ 02-03-2024 ఉదయం 11 గంటలకు జోన్-8 (వేపగుంట) జోనల్ కార్యాలయంలో నిబంధనకు లోబడి కమీషనర్ వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం పాట నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ హైమావతి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత జోన్-8 కార్యాలయము నందు పనివేళలో కార్యాలయ పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆమె తెలిపారు.

# విఎంఆర్‌డిఏ ఛైర్ పర్సన్ గా సనపల చంద్రమౌళి



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 :** విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (వి ఎం ఆర్ డి ఏ) ఛైర్ పర్సన్ గా సనపల చంద్రమౌళిని నియమితులయ్యారు. ఈ మేరకు మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీస్ చట్టం అనుసరించి ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. విద్యావంతుడు న్యాయ శాస్త్రం మాస్టర్ డిగ్రీ బిజినెస్ మేనేజ్మెంట్ లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి వ్యాపారవేత్తగా కొనసాగుతూ రాజకీయాలపై మక్కువతో సనపల చంద్రమౌళి వైసిపి ఆవిర్భావం నుంచి విశేష సేవలు అందించారు. మాధవధార వైసిపి వార్డు అధ్యక్షునిగా, ఉత్తర నియోజకవర్గ కన్వీనర్ గా, రాష్ట్ర కార్యదర్శిగా అందరితో కలిసిమెలిసి పనిచేశారు. పార్టీ పెద్ద నాయకులతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అందరితో సన్నిహితంగా పార్టీలో కొనసాగారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం తాజాగా వి ఎం ఆర్ డి ఏ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు అప్పగించింది. పార్టీ ఆదేశాల మేరకు చంద్రమౌళి త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు చంద్రమౌళి ఓ ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రాంతీయ సమన్వయ కర్త, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఇతర నాయకులకు చంద్రమౌళి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అవతార్ మెహర్ బాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

## ఆలయ కమిటీ సభ్యురాలు శాంతి ప్రసాద్



**చింతపల్లి, ఫిబ్రవరి 27 :** అవతార్ మెహర్ బాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అవతార్ మెహర్ బాబా ఆలయ కమిటీ సభ్యురాలు కోరాబు కొండమ్మ (శాంతి ప్రసాద్) అన్నారు. అవతార్ మెహర్ బాబా ఆలయానికి సోమవారం విచ్చేసిన ఆమె మెహర్ బాబాను దర్శించుకున్నారు.

**IndoStar Home Finance Private Limited** INDOSTAR
**Regd. Office: -** Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093
**CIN :** U65990MH2016PTC271587 **Tel:** +91 22 45107701
**Email:** connect@indostarhfc.com; **Website:** www.indostarhfc.com

**నోటీసు**

పేరా 93 మాస్టర్ ఆదేశాలు - నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ - హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వ్‌బ్యాంక్) ఆదేశాలు, 2021 ప్రకారం, ఇందుమూలముగా తెలియచేయుట యేమనగా మా కంపెనీ ఆఫీసు ప్రస్తుతం పాత వార్డు -2, కొత్త వార్డు-1, బ్లాక్ నెం.-2, సర్వే నెం. 79/2, వి.సి.పి. రోడ్డు, (ఆర్‌టిసి కాంప్లెక్స్ నుండి సిటీ క్లబ్ రోడ్డు), రైల్వే స్టేషన్ రోడ్డు, శ్రీ సూర్య రెసిడెన్సీ ఎదురుగా, బొబ్బిలి మున్సిపాలిటీ, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535558, పిన్‌కోడ్ -535558 దగ్గర పనిచేయుచున్నది. ఈ ఆఫీసు **30వ తేది మే 2024**న, వ్యాపార వేళలు ముగిసే సమయం నుంచి మూసివేయబడును. మీకు యేవిధమైన సహాయము కావలసినచో, మీరు పైన పేర్కొనబడిన అడ్రసులో విచారించవచ్చును లేక ఇ-మెయిల్ ద్వారా **connect@indostarhfc.com** కు సంప్రదించవచ్చును.
ఈ నోటీసును కంపెనీ వెబ్‌సైట్ **(www.indostarhfc.com)** లో కూడ చూడవచ్చును.

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున,
సం/-
నిధి నదాని,
కంపెనీ సెక్రటరీ
తేది: 27-02-2024